# ఎన్నికల హామీలు అటకెక్కించి నిస్సిగ్గుగా విజయోత్సవాలా

- పాటంశెట్టి సూర్యచంద్ర ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి




**గోకవరం,జూన్20.అక్షర టైమ్స్:** గెలుపే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలకు వందలాది హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటని జగ్గంపేట ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అరకొర పనులు చేసి, పూర్తిగా హామీలు నెరవేర్చినట్టు మహాసభలు నిర్వహించడం ప్రజలను వంచించడమేనన్నారు.?ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రధాన హామీలను కూటమి ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని సూర్యచంద్ర విమర్శించారు.?మహిళలకు ప్రతి నెల ఇవ్వాల్సిన 1500 'మహాశక్తి' పథకం ఏమైందని,?నిరుద్యోగులకు నెలకు 3000 భృతి ఇస్తామన్న హామీ ఏ తీరానికి చేరిందని,?కౌలు రైతులకు 20,000 సాయం ఎక్కడని,?ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామన్న మాట ఏమైందని,?వృద్ధులు,వితంతువులు, వికలాంగుల పింఛన్ల పరిస్థితి ఏంటని, కాపు,ఎస్సీ, బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా ఉత్సవాలు ఎలా చేసుకుంటారని సూర్యచంద్ర ప్రశ్నించారులి "జగ్గంపేట నియోజకవర్గంలో 25 వేల ఇళ్లు నిర్మిస్తాం... 25 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తాం" అని నమ్మబలికిన ఎమ్మెల్యే కుమారుడు జ్యోతుల నవీన్ కుమార్ గారు ఇప్పుడు ఆ హామీలను పూర్తిగా మర్చిపోయారని సూర్యచంద్ర మండిపడ్డారు. హామీల అమలులో సున్నా సాధించిన వీరు 200 కోట్ల అవినీతి మార్కును దాటి దోపిడీలో మాత్రం రికార్డు సృష్టించారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఏలేరు నది ఆధునీకరణ చేస్తామన్నారు,తీరా గెలిచాక ఏలేరులోని ఇసుక మొత్తాన్ని దోచేస్తూ ఇసుక మాఫియాగా మారారన్నారు.మల్లవరం ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామన్నారు నేటికీ పనులు మొదలుపెట్టలేదన్నారు.ఎన్నికల ముందు ?కిర్లంపూడి, గోకవరం మండలాల్లో డిగ్రీ కాలేజీలు ఏర్పాటు అన్నారు నేడు ఆ ఊసే లేదు. గెలిచిన వెంటనే గోకవరంలో ఫైర్ స్టేషన్, సంత మార్కెట్ నిర్మిస్తామన్నారు గెలిచి రెండేళ్లయిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుంది. గ్రామాల్లో సీసీ డ్రెయిన్లు నిర్మిస్తామన్న మాట నీటిమూటలైంది ?"స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఆయన కుమారుడు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో జరిగింది కేవలం 10 శాతం అభివృద్ధే.. కానీ అవినీతి మాత్రం 90 శాతం జరిగిందన్నారు." ?ప్రజా సమస్యలపై గళమెత్తుతూ, అవినీతిని ప్రశ్నిస్తున్న తమపై తప్పుడు కేసులు బనాయించడం చేతగానితనానికి నిదర్శనమని కేసులకు భయపడమని ప్రజలకు సమాధానం చెప్పి తీరాల్సిందేనని సూర్యచంద్ర స్పష్టం చేశారు. ?రేపు జగ్గంపేటలో జరగబోయే కూటమి విజయోత్సవ మహాసభ వేదికగా.. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ వాగ్దానాన్ని ఏ తేదీలోగా, ఎప్పటిలోగా పూర్తి చేస్తారో స్పష్టమైన 'యాక్షన్ ప్లాన్' ప్రకటించాల్సిన బాధ్యత శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారి పై ఉందని, ప్రజలకు సమాధానం చెప్పి తీరాలని పాటంశెట్టి సూర్యచంద్ర డిమాండ్ చేశారు

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

# ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ గ్రాడ్యుయేషన్ డే 2026





**గోకవరం,జూన్20.అక్షర టైమ్స్:** ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, ఈ రోజు 2022-2026 బ్యాచ్ బి .ఫార్మసీ , విద్యార్థులకు వైభవంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించబడ్డాయి. కళాశాల ప్రిన్సిపాల్ డా. త్రినాధ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ అవినాష్ విచ్చేసి విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికెట్లు అందజేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఫార్మసీ విద్యార్థులు సమాజ ఆరోగ్యానికి సేవ చేసే బాధ్యతను గుర్తించి, నీతి, నిజాయితీతో పనిచేయాలి. ఆదర్శ కాలేజ్ నుండి వెళు తున్న మీరు దేశానికి, సమాజానికి మంచి ఫార్మాసిస్టులుగా పేరు తెచ్చుకోవాలి" అని విద్యార్థులకు సూచించారు. కళాశాల చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ విద్యార్థుల కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. సెక్రటరీ డాక్టర్ నాగమణి మాట్లాడుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఉన్నత విద్యను అభ్యసించాలని తెలియజేశారు. డైరెక్టర్ సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులకు సమయపాలనన్నది అత్యంత ముఖ్యమని ఎంత కష్టపడితే అంత అభివృద్ధి ఉంటుందని తెలియజేశారు. డైరెక్టర్ డాక్టర్ హారిక మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో డిగ్రీ కాకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని దానికి ఇప్పుడు తోడు ఉంటుందని తెలియజేశారు. డాక్టర్ ప్రవళిక మాట్లాడుతూ రోగికి రోగాన్ని తగ్గట్టు మందులు ఎలా ఇస్తారో అలాగే బయట ప్రపంచానికి వెళ్ళినప్పుడు సమయపాలనతో ఎదగాలని తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన టాపర్స్‌కు, అకాడమిక్, కల్చరల్, స్పోర్ట్స్ విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, మెడల్స్ ప్రదానం చేశారు. చివరగా విద్యార్థులు మాట్లాడుతూ ఆదర్శ మాకు అత్యుత్తమ శిక్షణ క్రమశిక్షణ ఇచ్చిందన్నే ప్రధాన కారణం నేనేనని మా యొక్క రోగత్కి సహకరించిన మా తల్లిదండ్రులతో పాటు గురువులకు పాదాభివందనాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్‌మెంట్ సభ్యులు, అన్ని డిపార్ట్‌మెంట్ల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, గ్రాడ్యుయేట్స్ తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో ఆర్గనైజేషన్ కమిటీ కన్వీనర్ వోట్ ఆఫ్ థాంక్స్ తెలియజేశారు. జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.

## రైతుల కళ్ళల్లో ఆనందం నింపడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

- అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**గోకవరం,జూన్21.అక్షర టైమ్స్:** 2026-27 లో మొదటి విడత విడత అన్నదాత సుఖీభవ మరియు పి యమ్ కిసాన్ నగదు జమ కార్యక్రమం గోకవరం ఎంపీడీవో కార్యాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహార ధాన్యలను ఆయన పరిశీలించారు. ఆయన చేతుల మీదుగా రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు శ్రీకారం చుట్టిందని, గత ప్రభుత్వంలో రైతును నట్టేట ముంచిందని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ప్రతి ఒక్కరు యూరియా వాడకం తగ్గించాలని సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన రైతులకు సూచించారు. మండలంలో అన్నదాత సుఖీభవ మరియు పి యమ్ కిసాన్ పథకంలో 7742 మంది రైతులకు 4.80కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలో జమ అయినవని, ప్రతి రైతుకి 7000 రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు నియోజవర్గ నాయకులు, మండల నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏలేశ్వరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**ఏలేశ్వరం,జూన్19.అక్షర టైమ్స్:** కాకినాడ జిల్లా ఏలేశ్వరం పట్టణం అంబేద్కర్ నగర్‌లోని అంగన్వాడి కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరిశీలించారు.ఈ సందర్భంగా అంగన్వాడి ప్రీ స్కూల్‌లో పాటించాల్సిన నియమాలు,నిర్వహణ విధానాలపై ఆమె ఆరా తీశారు.పిల్లలకు అందిస్తున్న పోషకాహారంపై వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే సత్యప్రభ, మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు.గుడ్లు, పాలు వంటి పోషకాహారాన్ని నిర్ణీత సమయాల్లో తప్పకుండా చిన్నారులకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జ్యోతుల పెదబాబు, అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, మూది నారాయణ స్వామి, రుచి రమేష్, ఎండగుడి నాగబాబు, సామంతుల గోపి, జిగటాపు సూరిబాబు,పలివెల శ్రీనివాస్, నూకతాటి ఈశ్వరుడు, పెంటకోట శ్రీధర్,అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి, సంక్షేమమే కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

- ఘనంగా లింగంపల్లి విలేజ్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం
- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,రఘునాథ్ యాదవ్
- సమస్యల పరిష్కారానికి వెంకట్ రెడ్డి కాలనీలో పాదయాత్ర






**శేరిలింగంపల్లి,జూన్20.అక్షర టైమ్స్:** ప్రతినిధి ఎం.ఈరన్న శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ప్రజల సౌకర్యార్థం, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం శేరిలింగంపల్లి డివిజన్ లింగంపల్లి విలేజ్‌లో ప్రజల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఆయన ప్రజాప్రతినిధులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఏసీ ఛైర్మన్, శాసనసభ్యులు అరెకపూడి గాంధీ, యాదవ కో ఆపరేటివ్ కార్పొరేషన్ ఛైర్మన్ రఘునాథ్ యాదవ్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు హాజరయ్యారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులతో కలిసి కమ్యూనిటీ హాల్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన చేసి హాల్‌ను ప్రజలకు అంకితం చేశారు. సామాజిక కార్యక్రమాలకు వేదికగా కమ్యూనిటీ హాల్. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా డివిజన్‌లో మౌలిక సదుపాయాలను నిరంతరం అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ నూతన కమ్యూనిటీ హాల్ ద్వారా స్థానికులకు వివిధ సాంస్కృతిక, సామాజిక శుభకార్యక్రమాలు నిర్వహించుకునే అద్భుత అవకాశం లభిస్తుందన్నారు. భవిష్యత్తులోనూ డివిజన్ సమగ్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కాలనీల్లో పాదయాత్ర.. సమస్యల పరిష్కారానికి హామీ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం అనంతరం లింగంపల్లి విలేజ్, వెంకట్ రెడ్డి కాలనీలలో నెలకొన్న పలు లపై కార్పొరేటర్ పాదయాత్ర చేస్తూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. స్థానికులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి వంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన స్థానిక నాయకులకు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న నేతలు, ప్రజలు:**

ఈ కార్యక్రమంలో లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మి నారాయణ గౌడ్, జి జనార్దన్ రెడ్డి, కే రాంచందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డు మెంబర్లు కవిత, శ్రీకళ, రాము, నాయకులు లక్ష్మణ్ యాదవ్, శ్రీకాంత్ దేవులపల్లి, రాజ్ కుమార్, రవీందర్, రమేష్, రవి, సాయన్న, రాజారెడ్డి, కోదండరాం, పాండు ముదిరాజ్, గఫుర్, పొట్ట మల్లికార్జున్, బాలరాజ్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, నర్సింహా, కుమార్, వెంకటేశ్వర్లు, ఖాజా పాషా, అజీమ్, మహేందర్ సింగ్, మొయిస్, రాజు యాదవ్, రవి, అహ్మద్, శేఖర్, జ్ఞానేశ్వర్, రేణుక, రాజు, స్రవంతి, ఖంసమ్మ, బసుదేవ్, కిషోర్ యాదవ్, పులి సాయి, శివరాం యాదవ్, రఘు యాదవ్, భరత్ గౌడ్, హరీష్ యాదవ్, రేవంత్, నరేష్, కిరణ్ ముదిరాజ్, సల్మాన్, కే విజయ్ యాదవ్, హరీష్ ముదిరాజ్, మహేష్ దేవులపల్లితో పాటు మహిళలు చంద్రకళా, సుజాత, కుమారి, కళ్యాణి, లక్ష్మి, ముంతాజ్ బేగం మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జమ్మిగడ్డకు ఊరట.. బిజేఆర్ కాలనీలో డ్రైనేజీ సమస్యకు చెక్.!

- స్పందించిన కేశెట్టి ప్రసాద్
- యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసిన జలమండలి సిబ్బంది



**కాప్రా,జూన్20. అక్షర టైమ్స్:** ప్రతినిధి గోపగానీ పాండు జమ్మిగడ్డ బిజేఆర్ కాలనీలోని అభయ ఆంజనేయ స్వామి ఆలయం రోడ్డుపై డ్రైనేజీ మురుగునీరు పొంగిపొర్లడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్లపై మురుగునీరు చేరడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, స్థానికులు ఇబ్బందికర పరిస్థితుల్లో రాకపోకలు సాగించాల్సి వచ్చింది. దుర్వాసన వ్యాపించి ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యపై సమాచారం అందుకున్న ఏఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్ వెంటనే స్పందించి ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం సంబంధిత జలమండలి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టేలా ఒత్తిడి తీసుకువచ్చారు. దీంతో జలమండలి సిబ్బంది యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి డ్రైనేజీ లీకేజీని పూర్తిగా నివారించారు.ఈ సందర్భంగా కేశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ, కాలనీలో డ్రైనేజీ, రహదారులు లేదా ఇతర ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించిన జలమండలి సిబ్బంది, సూపర్‌వైజర్ గోవర్ధన్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఘనంగా 'ఫాదర్స్ డే' 'యోగా దినోత్సవ' వేడుకలు






**శేరిలింగంపల్లి,జూన్20.అక్షర టైమ్స్:** ప్రతినిధి ఎం.ఈరన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని శ్రీరామ్ నగర్ 'బి' బ్లాక్‌లో గల శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం మరియు ఫాదర్స్ డే వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు యోగాసనాలను ప్రదర్శించారు.యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం: ప్రిన్సిపాల్ సుధా ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ సుధా పాల్గొని విద్యార్థులకు యోగా యొక్క ప్రాముఖ్యతను, దాని వల్ల కలిగే లాభాలను వివరించారు. ప్రతిరోజూ యోగా చేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా సూర్య నమస్కారాలు చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవని, మనిషి నిత్యం ఉల్లాసంగా, దృఢంగా తయారవుతారని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

**తండ్రి స్థానం అమూల్యం..**

అనంతరం పాఠశాలలో జరిగిన 'ఫాదర్స్ డే' వేడుకలలో ప్రిన్సిపాల్ సుధా మాట్లాడుతూ.. ఫాదర్స్ డే అనేది కేవలం ఒక రోజు జరుపుకునే వేడుక మాత్రమే కాదని, మన ఎదుగుదలకు కారణమైన తండ్రులకు, తండ్రి లాంటి వ్యక్తులకు గౌరవాన్ని, కృతజ్ఞతను తెలియజేసే అద్భుతమైన అవకాశమని కొనియాడారు. "తండ్రులు తమ పిల్లలకు కేవలం ఆర్థిక భద్రతను అందించడమే కాకుండా.. జీవితంలో పనికొచ్చే ముఖ్యమైన విలువలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం మరియు సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని నేర్పిస్తారు. పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించే తండ్రి సేవలను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి" అని ఆమె అన్నారు. తల్లిదండ్రులను దైవ సమానులుగా భావించాలని, జీవితంలో ప్రతి విషయంలోనూ వారికి తోడుగా ఉంటూ గౌరవించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మసీద్ బండ, శిల్పా వ్యాలీలలో డ్రైనేజీ సమస్యలపై ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సమీక్ష




శేర్లింగంపల్లి,జూన్20.అక్షర టైమ్స్: ప్రతినిధి ఎం.ఈరన్న శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో ఉన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ఆదేశించారు. మసీద్ బండ డివిజన్ పరిధిలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలపై ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అధికారులతో కలిసి ప్రత్యేకంగా చర్చించారు. స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్న ఆయన, సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

**శిల్పా వ్యాలీ డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థపై సమావేశం**

అనంతరం శిల్పా వ్యాలీలోని డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థ ఆధునీకరణ, విస్తరణ పనుల పట్ల సంబంధిత ప్రభుత్వ శాఖల తో ఎమ్మెల్యే ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ ఓవర్‌ఫ్లో కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పైప్‌లైన్ పనులను వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు.

**పాల్గొన్న ప్రముఖులు**

ఈ క్షేత్రస్థాయి పరిశీలన మరియు సమీక్షా సమావేశంలో శేర్లింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేంద్ర యాదవ్, నియోజకవర్గ ముఖ్య నాయకులు, జీహెచ్ఎంసీ మరియు జలమండలి ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటింటి సమగ్ర సర్వే వేగవంతం

ఆల్లుర్తి గ్రామంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ



పొదలకూరు,జూన్20.అక్షర టైమ్స్:-రిపోర్టర్ ఆనంద్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా పొదలకూరు మండలంలోని ఆల్లుర్తి గ్రామంలో శనివారం పోలింగ్ బూత్ నంబర్--30 పరిధిలోని ముస్లిం వీధిలో ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ బీఎల్ఓ సల్మాన్ రాజు, గ్రామ బీఎల్ఓలు కండే మనోహర్, ప్రభాకర్ రెడ్డి గ్రామ ప్రజలకు సమగ్ర సర్వే ఉద్దేశ్యం, నమోదు చేయాల్సిన వివరాలు, సర్వే ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యుల వివరాలు,ఇతర అవసరమైన సమాచారాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.సర్వే ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని బీఎల్ఓ కండే మనోహర్ కోరారు. ప్రతి కుటుంబం సహకరించి సరైన సమాచారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామంలో సర్వే కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని, ఇప్పటికే సగానికి పైగా ఇళ్లలో సర్వే పూర్తయిందని మాజీ ఉపసర్పంచ్ షేక్ ఖాదర్ భాషా తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, సర్వే సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అధికారులు నిర్దేశించిన గడువులోగా సర్వే పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

# ఎరువుల విషయంలో రైతులు అపోహాలు నమ్మొద్దు

- ఎరువుల సరఫరా పై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు : మేనేజర్ ప్రకాష్ రెడ్డి






ఆదోని,జూన్20.అక్షర టైమ్స్: రైతులకు అవసరమైన ఎరువులను ప్రభుత్వ నిర్ణయించిన ధరకే అందిస్తున్నామని కేడీసీఎంఎస్ మేనేజర్ ప్రకాశ్ రెడ్డి శనివారం మీడియాకు తెలిపారు. యూరియాను రూ.266కే విక్రయిస్తూ రైతులకు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు . ప్రస్తుతం కొన్ని వ్యవసాయ మందులు స్టాక్‌లో లేకపోయినా, కొత్త నిల్వలు వచ్చిన వెంటనే రైతులకు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఎరువుల పంపిణీలో అవినీతికి తావులేకుండా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) విధానాన్ని అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా గోడౌన్‌లో ఉన్న ఎరువుల నిల్వలు, రైతులకు జరిగిన విక్రయాలు, మిగిలిన స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు నమోదు అవుతుండటంతో పూర్తి పారదర్శకత నెలకొంటోందని వివరించారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, గోడౌన్‌లో నిల్వలు ఉన్నంత వరకు ప్రతి అర్హ రైతుకు ఎరువులు అందజేస్తామని భరోసా ఇచ్చారు. వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ఎరువుల నిల్వలను అందుబాటులో ఉంచేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

# నాగార్జున స్కూల్లో ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు..




పొదలకూరు,జూన్20.అక్షర టైమ్స్:-రిపోర్టర్ ఆనంద్ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పొదలకూరు పట్టణంలోని నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం ముందస్తుగా యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగా యొక్క ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలు, నిత్య జీవితంలో యోగా అవసరంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంలో యోగా మాస్టర్ ప్రదీప్ విద్యార్థులకు వివిధ రకాల యోగాసనాలు, ప్రాణాయామాలను ప్రదర్శించి చేయించారు.యోగాసనాలను సక్రమంగా చేయడం వల్ల శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని వివరించారు. నేటి ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో యోగా ప్రతి ఒక్కరికీ అవసరమని పేర్కొన్నారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు.ప్రాణాయామం ద్వారా శ్వాసకోశ వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు మనస్సు ప్రశాంతంగా ఉంటుందని యోగా మాస్టర్ తెలిపారు. విద్యార్థులు యోగా సాధన పట్ల ఆసక్తి కనబరచడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ దుర్గ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ కొంత సమయం యోగా సాధనకు కేటాయిస్తే ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చని సూచించారు. విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా ముఖ్యమని, యోగా అందుకు ఉత్తమ మార్గమని తెలిపారు.పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# ఆన్‌లైన్ వ్యాపార మోసం: ఏడుగురు సైబర్ నేరగాళ్ల అరెస్ట్



శేర్లింగంపల్లి,జూన్20.అక్షర టైమ్స్:-ప్రతినిధి రిపోర్టింగ్ ఎం.ఈరన్న అంతర్జాల (ఆన్‌లైన్) వ్యాపార మోసం కేసును సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. మోసాల ద్వారా వచ్చిన అక్రమ నగదును తరలించేందుకు (మనీ లాండరింగ్) నకిలీ బ్యాంక్ ఖాతాలను తెరిచి, నిర్వహిస్తూ నేర ముఠాలకు సహకరిస్తున్న ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. దర్యాప్తులో నిందితులు బ్యాంక్ ఖాతాలను ఏర్పాటు చేయడం, ఖాతాదారులను సమకూర్చడం, మోసపూరిత నగదును సేకరించి రవాణా చేయడంలో కీలక పాత్ర పోషించినట్లు వెల్లడైంది.

**అరెస్టు చేసిన నిందితులు - వారి పాత్రలు:**

రాపర్తి గౌతమ్ (ఏ 8): (వయస్సు: 28, స్వయం చాలిత వాహన చోదకుడు, విశాఖపట్నం) -- ఖాతా మరియు నగదు సరఫరాదారుడు. సేనాపతి పెంటయ్య (ఏ 9): (వయస్సు: 56, గాజువాక, విశాఖపట్నం) -- నగదు స్వీకర్త. బోడాల సాయి కుమార్ (ఏ 10): (వయస్సు: 28, వస్తు రవాణాదారుడు, ద్వారకానగర్, విశాఖపట్నం) -- ఖాతా సరఫరాదారుడు. మురపాకల కుమార్ (ఏ 11): (వయస్సు: 30, ప్రైవేట్ ఉద్యోగి, గాజువాక, విశాఖపట్నం) -- ఖాతా సరఫరాదారుడు. విజ్జపు సత్యనారాయణ (ఏ 13): (వయస్సు: 44, వ్యాపారం, పెదగంట్యాడ, విశాఖపట్నం) -- ఖాతాదారుడు. మంత్రి సాయి కుమార్ (ఏ 14): (వయస్సు: 24, ప్రయాణ సాధనాల వ్యాపారం, పట్టభద్రుడు, గాజువాక, విశాఖపట్నం) -- నగదు సరఫరాదారుడు. ఉట్ల సత్యనారాయణ (ఏ 15): (వయస్సు: 27, విద్యార్థి, రాయదుర్గం, హైదరాబాద్) -- ఖాతాదారుడు.

**దర్యాప్తు వివరాలు:**

బోడాల సాయి కుమార్ (ఏ 10) మోసపు నగదును సేకరించి రాపర్తి గౌతమ్ (ఏ 8)కు ఇవ్వగా, అతను ప్రధాన నిందితుడు సేనాపతి గణేష్ ఆదేశాల మేరకు ఆ నగదును సేనాపతి పెంటయ్య (ఏ 9)కు అందజేశాడు. మంత్రి సాయి కుమార్ (ఏ 14) నగదు రవాణాలో కీలక సహాయక పాత్ర పోషించాడు. మరో ప్రత్యేక పోలీసు బృందం హైదరాబాద్‌లోని రాయదుర్గం, మణికొండ ప్రాంతాల్లో దాడులు చేసి ఉట్ల సత్యనారాయణ (ఏ 15)ను అరెస్ట్ చేసింది. ఈ నెట్‌వర్క్ వెనుక ఉన్న ప్రధాన సూత్రధారుల కోసం దర్యాప్తు కొనసాగుతోంది.

**ప్రజలకు పోలీసుల సూచనలు:**

డబ్బు ఆశకు లోబడి మీ బ్యాంక్ ఖాతాలు, నగదు ఉపసంహరణ కార్డులు, సమాచార మార్పిడి కార్డులు (సిమ్ కార్డ్), గుర్తింపు పత్రాలను ఇతరులకు ఇవ్వడం తీవ్రమైన నేరం. వివిధ సంస్థల పేరుతో వచ్చే అనుమానాస్పద లింకులను (అంతర్జాల ముడులను) క్లిక్ చేయవద్దు. రహస్య సంకేతాలు, అంతర్జాల బ్యాంకింగ్ గూఢపదాలను (పాస్‌వర్డ్) ఎవరికీ చెప్పవద్దు. ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల ద్వారానే పెట్టుబడులు పెట్టాలి. అధిక లాభాల ఆశ చూపే అనధికారిక యాప్‌లు, సామాజిక మాధ్యమ సమూహాలను (గ్రూపులను) నమ్మవద్దు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సంఖ్యకు ఉచితంగా కాల్ చేయండి లేదా జాతీయ సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయండి.

**బ్యాంకు అధికారులకు హెచ్చరికలు:**

నకిలీ ఖాతాలను తెరవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే బ్యాంకు సిబ్బందిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. ఖాతాల ప్రారంభంలో ఖాతాదారుల వివరాల ధృవీకరణ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి. అనుమానాస్పద, అసాధారణ లావాదేవీలను నిరంతరం పర్యవేక్షించి, ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించాలి.

# బచపన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు ఫాదర్స్ డే వేడుకలు..




పొదలకూరు,జూన్20.అక్షర టైమ్స్:-రిపోర్టర్ ఆనంద్ పొదలకూరు పట్టణంలోని కెనరా బ్యాంకు భవనం పై అంతస్తులో నిర్వహిస్తున్న బచపన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం ముందస్తు ఫాదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తండ్రుల పట్ల ఉన్న ప్రేమ, గౌరవాన్ని వినూత్నంగా వ్యక్తం చేస్తూ ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఫాదర్స్ డే సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆర్ట్ అండ్ క్రాఫ్ట్' కార్యక్రమం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. చిన్నారులు తమ చేతులతో అందమైన గిఫ్ట్ కార్డులను తయారు చేసి తండ్రులకు అంకితం చేశారు.రంగురంగుల కార్డులపై శుభాకాంక్షలు, ప్రేమాభిమానాలను వ్యక్తం చేస్తూ తమ భావాలను సృజనాత్మకంగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు కుటుంబ విలువలను తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. 'ఆర్ట్ అండ్ క్రాఫ్ట్' సెషన్ ద్వారా పిల్లలు తమ తండ్రులపై ఉన్న ప్రేమను అందమైన గిఫ్ట్ కార్డుల రూపంలో వ్యక్తం చేయడం ఆనందంగా ఉందన్నారు. చిన్నారులు రూపొందించిన ప్రతి గిఫ్ట్ కార్డులో వారి నిష్కల్మషమైన ప్రేమ, ఆప్యాయత, సృజనాత్మకత ప్రతిబింబించాయని పేర్కొన్నారు. ఇలాంటి ప్రత్యేక దినోత్సవాల ద్వారా పిల్లల్లో తల్లిదండ్రుల పట్ల గౌరవం, కృతజ్ఞత భావం పెంపొందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం స్కూల్ యాజమాన్యం విద్యార్థుల తండ్రులందరికీ ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలిపింది.

# ఇండియన్ క్రికెట్ జట్టుపై అపార అభిమానం..

- చెన్నైలో మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించిన పొదలకూరు వాసి..



పొదలకూరు,జూన్20.అక్షర టైమ్స్:-రిపోర్టర్ ఆనంద్ భారత క్రికెట్ జట్టుపై అపారమైన అభిమానం కలిగిన నెల్లూరు జిల్లా పొదలకూరుకు చెందిన షేక్ గౌస్ బాషా మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారు. చెన్నైలోని చిదంబరం స్టేడియంలో శనివారం జరిగిన ఇండియా-ఆఫ్ఘనిస్తాన్ మూడో వన్డే మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించి భారత జట్టుకు మద్దతు తెలిపారు.పొదలకూరు పట్టణంలోని గేట్ సెంటర్‌కు చెందిన గౌస్ బాషా మ్యాచ్ సందర్భంగా భారత జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ క్రీడాకారులు, అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు.స్టేడియంలో భారత జట్టుకు మద్దతుగా నినాదాలు చేస్తూ తన దేశభక్తిని, క్రికెట్‌పై ఉన్న ప్రేమను చాటుకున్నారు.క్రికెట్ అంటే ప్రాణంగా భావించే గౌస్ బాషాకు భారత జట్టు ఆడే ప్రతి మ్యాచ్ ప్రత్యేకమే.దేశంలోని ఏ నగరంలో మ్యాచ్ జరిగినా వీలైనంత వరకు అక్కడికి వెళ్లి ప్రత్యక్షంగా వీక్షించడం ఆయనకు అలవాటుగా మారింది. గతంలో బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్, ఢిల్లీ తదితర నగరాల్లో జరిగిన పలు అంతర్జాతీయ మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించి భారత జట్టుకు తన మద్దతును తెలియజేశారు.ఈ సందర్భంగా గౌస్ బాషా మాట్లాడుతూ భారత జట్టు విదేశాల్లో ఆడే మ్యాచ్‌లను కూడా ప్రత్యక్షంగా వీక్షించాలనే కోరిక తనకు ఎంతోకాలంగా ఉందన్నారు. ఆ కలను సాకారం చేసుకునేందుకు ఆర్థికంగా సహకరించగల దాతలు ముందుకు రావాలని కోరారు. భారత జట్టు విజయాలను ప్రత్యక్షంగా ఆస్వాదించడం తన జీవితంలో ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపారు.క్రీడల పట్ల, ముఖ్యంగా భారత క్రికెట్ జట్టుపట్ల గౌస్ బాషా చూపుతున్న అంకితభావం స్థానిక యువతకు ఆదర్శంగా నిలుస్తోంది.

# అన్నదాత సుఖీభవ రైతు ఖాతాల్లో నిధులు జమ

- 46,85,000 రైతు ఖాతాలోకి 3,125 రూ ? కోట్లు నిధులు జమ :

కూటమి ప్రభుత్వం ఘనత ఎమ్మెల్యే పార్థసారథి





ఆదోని,జూన్20.అక్షర టైమ్స్: ఆదోని మండలం బల్లేకల్ గ్రామంలో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో తొలి విడత నిధుల జమ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, బెస్త కార్పొరేషన్ చైర్మన్ రామాంజనేయులు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోలినేని సూర్యనారాయణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆదూరి విజయకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46,85,000 రైతు ఖాతాల్లో 3125 కోట్ల రూ ?నిధులు జమ చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలతో పాటు కేంద్ర ప్రభుత్వం రూ.2 వేల చొప్పున మొత్తం రూ.7 వేల ఆర్థిక సాయాన్ని అందించడం ద్వారా రైతులకు సాగు పెట్టుబడుల భారం తగ్గుతుందన్నారు. రైతు కుటుంబాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే పార్థసారథి రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. రైతులు ఎదుర్కొంటున్న సాగునీరు, ఎరువులు, పంటల మార్కెటింగ్, విద్యుత్ తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇతర నాయకులు మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పంటల బీమా, సాగునీటి సదుపాయాలు, మద్దతు ధరలు, పెట్టుబడి సాయం వంటి పథకాల ద్వారా రైతాంగానికి అండగా నిలుస్తోందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం రైతు కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంపై హర్షం వ్యక్తం చేశారు. సాగు ప్రారంభ సమయంలో అందిన ఈ నిధులు విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు డీలర్ గిడ్డయ్య, బంగారయ్య, లక్ష్మిరెడ్డి, బసవరాజు, వెంకటేష్, గోవిందు, రామదాసు, వ్యవసాయ అధికారులు బాలవర్ధిరాజు, సుధాకర్, సచివాలయం అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు.తదితరులు పాల్గొన్నారు.

# 6 సెంటర్లు... 1821 మంది అభ్యర్థులు




నీట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

ఒంగోలు,జూన్20.అక్షర టైమ్స్: ఏపీ స్టేట్ బ్యూరో, షేక్. కరిముల్లా ఈనెల 21వ తేదీన జరిగే నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. పరీక్షలు జరిగే ఒంగోలు నగరంలోని 6 సెంటర్లను జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన రాజుతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఒంగోలులోని నవోదయ, కేంద్రీయ విద్యాలయం, దామచర్ల ఆంజనేయులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, డి.ఆర్.ఆర్.ఎం. పాఠశాల, పివిఆర్ బాలుర పాఠశాలలను ఈ పరీక్షకు ఎంపిక చేశారు. వీటితోపాటు ప్రశ్న పత్రాలను భద్రపరిచే కర్నూలు రోడ్డులోని భారతీయ స్టేట్ బ్యాంకు లోని లాకర్ సదుపాయాన్ని కూడా వీరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఈ 6 కేంద్రాలలో ఆదివారం జరిగే పరీక్షకు 1821 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని చెప్పారు. ఎన్.టి.ఏ. ఆదేశాల మేరకు మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమన్నారు. పరీక్ష ప్రశాంతంగా జరిగేందుకు ఆయా కేంద్రాల్లో అవసరమైన పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్య శిబిరం, అభ్యర్థుల సౌకర్యార్థం ఆర్టీసీ ద్వారా రవాణా సదుపాయం వంటి మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించినట్లు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించామన్నారు. మొత్తం ఆరు కేంద్రాలను రెండు జోన్లుగా విభజించి, మరింత భద్రత పర్యవేక్షణ కోసం ప్రతి జోనుకు అదనంగా ఇన్స్పెక్టరును కూడా కేటాయించామన్నారు. ఒంగోలుకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బస్టాండు, రైల్వే స్టేషన్లలో కూడా పోలీసుల ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వీరి వెంట డిఆర్ఓ మాధురి, ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, డి.ఎస్.పి. ఆర్. శ్రీనివాసరావు, పరీక్షల కోఆర్డినేటర్ అయిన కేంద్రీయ విద్యాలయ ఇంచార్జ్ ప్రిన్సిపల్ మనీష్, ఇతర అధికారులు ఉన్నారు.

# అన్నదాతకు అండగా 'అన్నదాత సుఖీభవ'

సీఎం చంద్రబాబు నాయకత్వంలో వ్యవసాయ రంగానికి పునర్వైభవం

వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

గత ప్రభుత్వ వైఫల్యాలతో దెబ్బతిన్న రంగాలను తిరిగి బలోపేతం చేస్తున్నాం

అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తున్నాం: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు





**అమరావతి/ చిలకలూరిపేట,జూన్ 20. అక్షర టైమ్స్:** ఏపీ స్టేట్ బ్యూరో, షేక్.కరిముల్లా రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకం ద్వారా రాష్ట్రంలోని లక్షలాది రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పల్నాడు జిల్లా, చిలకలూరిపేట నియోజకవర్గంలోని లింగంగుంట్ల గ్రామంలో శనివారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రైతుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20 వేల ఆర్థిక సాయం అందించే ఈ పథకం వ్యవసాయ రంగానికి బలమైన అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చిలకలూరిపేట నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుత పరిణామాలతో పాటు గత పరిస్థితులను కూడా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 2014లో ప్రజల అభిప్రాయానికి విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించారని, ఆ సమయంలో కొత్త రాష్ట్రానికి రాజధాని లేకపోవడం, కార్యాలయాలు లేకపోవడం, ఉద్యోగులు పనిచేసే పరిస్థితులు లేకపోవడం, రూ.16 వేల కోట్ల అప్పుతో రాష్ట్రం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నదని గుర్తు చేశారు. అలాంటి క్లిష్ట సమయంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించగల నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని ప్రజలు విశ్వసించి బాధ్యతలు అప్పగించారని చెప్పారు. ఆయన సమర్ధవంతమైన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. 2019లో కూడా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగి ఉంటే రాష్ట్రం దేశంలో అగ్రగామిగా నిలిచేదని అభిప్రాయపడ్డారు. అయితే 2019 ఎన్నికల్లో తప్పుడు హామీలు, మాయమాటలతో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్రంలోని వ్యవస్థలను దెబ్బతీసిందని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, హరిజన, గిరిజన, బడుగు బలహీన వర్గాల ప్రయోజనాలను దెబ్బతీసిందన్నారు. 2024 ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ, తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కలిసి కూటమిగా ఏర్పడి పోటీ చేయగా, రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టగల నాయకుడు చంద్రబాబేనని ప్రజలు విశ్వసించారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దెబ్బతిన్నట్లు గుర్తించామని, అన్ని శాఖల ఖజానాలు ఖాళీ అయ్యాయని చెప్పారు. అయినప్పటికీ ఎన్నికల హామీలు, సూపర్ సిక్స్ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పాలనా రికార్డును అధిగమించిందని తెలిపారు.

## రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం

అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.8,985.41 కోట్లు పంపిణీ చేసిందని మంత్రి తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.6,560.18 కోట్లు, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2,425.23 కోట్లు ఉన్నాయని చెప్పారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అమలవుతున్న ఈ పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద రూ.6 వేలు అందిస్తోందన్నారు. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది తొలి విడతలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు కలిపి ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు జమ చేసామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాయని వెల్లడించారు. వీరిలో 45,69,817 మంది భూ యజమాని రైతులు, 1,16,021 మంది అటవీ హక్కుల చట్టం (ఆర్ ఓ ఎఫ్ ఆర్) కింద సాగు చేస్తున్న రైతు కుటుంబాలు ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం రూ.3,125.47 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసామని తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2,342.92 కోట్లు, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.782.55 కోట్లు అని వివరించారు.

## రైతు సంక్షేమంపై ఆచరణలో చూపిన నాయకుడు చంద్రబాబు

రైతుల గురించి మాట్లాడేవారు చాలా మంది ఉన్నప్పటికీ, రైతు సంక్షేమాన్ని ఆచరణలో చూపించిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని మంత్రి అన్నారు. తాను ఒక రైతుగా, పౌరుడిగా ఇందుకు గర్వపడుతున్నానని చెప్పారు. గత ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వ్యవసాయ, సాగునీటి శాఖలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేసిందన్నారు. ప్రస్తుతం రైతులకు ఆర్థిక సాయం అందిస్తూ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. భూసార పరిరక్షణ, స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్, వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ల వినియోగం వంటి కార్యక్రమాలు గతంలో నిలిచిపోయాయని, ప్రస్తుతం వాటిని పునరుద్ధరించి రైతులకు అందిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగంలో అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం కూడా ఉంటోందని, శాస్త్రవేత్తల సూచనలు, ఆధునిక సాంకేతికతను వినియోగించి వ్యవసాయం చేస్తే లాభదాయకంగా ఉంటుందని రైతులకు సూచించారు. గత ఏడాది పొగాకు, కోకో, ఉల్లి, తోతాపురి మామిడి వంటి పంటలకు మార్కెట్ ధరలు తగ్గిన సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరలు అందించి రైతులకు తోడ్పాటును అందించిందన్నారు. తోతాపురి మామిడి ధరలు తగ్గిన నేపథ్యంలో ఈ ఏడాది కూడా కిలోకు రూ.4 ప్రోత్సాహకం అందిస్తున్నట్లు తెలిపారు.

## ఎరువుల వినియోగంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి

ఎరువుల పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో యూరియా, డీఏపీ ఎరువులు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అయితే రైతులు యూరియాను అధికంగా వినియోగిస్తున్నారని, దీని వల్ల నేల సారవంతత దెబ్బతినడంతో పాటు పంటలపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. రైతులు యాప్ ద్వారా అవసరమైన ఎరువులను పొందుతూ యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ఎరువుల సరఫరాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. గుంటూరు మిర్చికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని మంత్రి పేర్కొన్నారు. అయితే ఇటీవల చైనాకు ఎగుమతి చేసిన మూడు కంటైనర్ల మిర్చిని రసాయన అవశేషాల కారణంగా తిరిగి పంపించిన ఘటనను గుర్తు చేశారు. అందువల్ల రైతులు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు మొగ్గు చూపాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రజలందరూ ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

# అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

ఇచ్చిన మాట ప్రకారం తొలి విడత అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ నగదు బదిలీ

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి







**దర్శి,జూన్20.అక్షర టైమ్స్:** ముండ్లమూరు మండలం, శంకరాపురం గ్రామంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని అట్టహాసంగా దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ రైతులతో కలిసి ఎడ్ల బండి పై వచ్చి రైతు బిడ్డగా అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నిధులు విడుదల చేయగా దర్శి నియోజకవర్గంలో రైతుల అకౌంట్లో నిధులు జామ చేసే కార్యక్రమానికి డాక్టర్ లక్ష్మీ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రైతులకు ఆనందంలో ఆమె పాలుపంచుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇది ఒక మంచి కార్యక్రమం అని నాకు ఈ అవకాశం రావడం ఎంతో అదృష్టం అన్నారు. గత ఏడాది ఇదే అన్నదాత సుఖీభవ నిధులు విడుదల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మన దర్శి నియోజకవర్గంలో తూర్పు వీరాయపాలెం గ్రామంలో ప్రారంభించారు. నేడు చిలకలూరిపేట నియోజకవర్గంలో ప్రారంభించి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే తొలి విడత అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 5 వేల రూపాయలు, పిఎం కిసాన్ పథకం ద్వారా 2వేల రూపాయలు మొత్తం 7వేల రూపాయల నిధులు అకౌంట్లో జమ చేయడం జరిగిందని ఆమె వివరించారు. దర్శి నియోజకవర్గం లోని 42,871 రైతు ఖాతాల్లో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం ద్వారా రూ.28.494 కోట్లు ప్రభుత్వం పంపిణీ చేసింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.21.436 కోట్లు కాగా, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.7.059 కోట్లు జమ చేస్తున్నందుకు కూటమి ప్రభుత్వానికి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు. మనది రైతుల పక్షపాత ప్రభుత్వమని, రైతుల కోసం, రైతుల అభ్యున్నతి కోసం మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. పొగాకు రైతుల సమస్యను ప్రభుత్వం గుర్తించి వారి సమస్యను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. గత రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి స్వయంగా జిల్లా ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారని కేంద్రంతో మాట్లాడుతున్నట్లు కూడా ఆమె తెలిపారు. పొగాకు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి రైతుకు నష్టం జరగకుండా కిలో 200 రూపాయల ధర తగ్గకుండా కొనుగోలు చేసేందుకు మన ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆమె హామీ ఇచ్చారు. రైతులను ఆదుకోవడంలో మన ప్రభుత్వం చిత్త శుద్ధతో ఉందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, సకాలంలో ఎరువులు అందించడం రైతులకు అండగా ఉండడం మన ప్రభుత్వా లక్ష్యమన్నారు. అందులో భాగంగానే శనివారం అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణం లో మన గ్రామంలో జరుపుకుంటున్నామని, ఈ కార్యక్రమాలలో పాల్గొన్న వ్యవసాయ శాఖా అధికారులకు, రైతులకు, రైతు కుటుంబాలకు, కూటమి శ్రేణులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు.

# ఎస్.టి. కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



**గిద్దలూరు,జూన్ 20.అక్షర టైమ్స్:** గిద్దలూరు పట్టణంలోని ఎస్.టి. కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న సేవలు, పోషకాహార పంపిణీ, హాజరు నమోదు మరియు మౌలిక వసతులను పరిశీలించి సంబంధిత అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు, గర్భిణీలు మరియు బాలింతల మంచి ఆరోగ్యానికి, సంక్షేమానికి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. కేంద్రాలకు వచ్చే గర్భిణీలకు, బాలింతలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని సేవలు సక్రమంగా చేరేలా అధికారులు ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని కేంద్రం లో పరిశుభ్రమైన వాతావరణం పిల్లలకు కల్పించాలని, కేంద్రాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కూటమిప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ కార్యక్రమాల అమలుపై నిరంతరం పర్యవేక్షణ, ఆకస్మిక తనిఖీలు కొనసాగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం చిన్నారులకు అందిస్తున్న పోషక పదార్థాల స్టాక్ రిజిస్టర్లు , స్టోర్ రూమ్, చిన్నారుల భోజన రుచిని స్వయంగా తిని పరిశీలించారు. పరిశీలన అనంతరం ఎమ్మెల్యే కొంచెం సేపు చిన్నారులతో ఆడుతూ సరదాగా గడిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు పట్టణ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో రూ.6.33కోట్లు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేశాం

- వైసీపీ హయాంలో ఎంత మందికి సాయం చేశారో చెప్పగలరా..
- 41మందికి రూ.29.70లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



**అనంతపురం,జూన్21.అక్షర టైమ్స్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.6.33కోట్ల రూపాయలు సాయం చేశామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు తెలిపారు. అదే ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎంతమంది, ఎంత సాయం చేశారా చెప్పగలరా అని సవాల్ విసిరారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 31వ విడుతలో భాగంగా మొత్తం 41మందికి రూ.29.70లక్షల రూపాయల చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందన్నారు. ఎక్కడ ఎవరికి ఇబ్బంది ఉన్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందిస్తున్నారన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలను విస్తృతం చేయడంతో పాటు అత్యవసర సమయాల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన వారికి కూడా ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. ఈ రెండేళ్లలో 637మందికి 6కోట్ల 33లక్షలకు పైగా సాయం చేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏ రోజు ఇలాంటి సాయం అందలేదన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఇంత పెద్ద ఎత్తున సాయం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు నాయుడుకి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# టీడీపి నాయకులు మునగా శ్రీను ని పరామర్శించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ - డాక్టర్ కడియాల లలిత్ సాగర్



**దర్శి,జూన్20.అక్షర టైమ్స్:** దర్శి రామాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ మునగా శ్రీను ఇటీవల మోకాలు ఆపరేషన్ చేపించుకొని దర్శి లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుంగా శనివారం సాయంత్రం దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు, కురిచేడు మండల టిడిపి అధ్యక్షులు పిడతల నేమిలయ్య, టిడిపి నాయకులు సానే సుబ్బయ్య తదితరులు ఉన్నారు.

# భువనమ్మకు జన్మదిన శుభాకాంక్షలు: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ





**దర్శి,జూన్20.అక్షర టైమ్స్:** నారా భువనేశ్వరి జన్మదినాన్ని పురస్కరించుకుని ముండ్లమూరు మండలం, శంకరాపురం లోని అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ వేదిక వద్ద దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మహిళలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ... వేలాదిమంది నిరుపేద విద్యార్థులకు విద్యనందించిన విద్యావేత్త, లక్షలాదిమంది మహిళలకు ఆదర్శంగా నిలిచిన వ్యాపారవేత్త, నిస్వార్థంతో ఎందరో ఆపన్నులకు సేవలందించిన సేవా మూర్తి, నిరాడంబరతకు నిలువెత్తు రూపం, మమతాను రాగాలకు ప్రతిరూపమైన మాతృమూర్తి, మా నారా భువనమ్మ అని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలియజేసారు.

# పరిసరాల పరిశుభ్రత పౌష్టికాహార లక్ష్యంగా అంగన్వాడీలు నిర్వహించాలి

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ





**దర్శి,జూన్20.అక్షర టైమ్స్:** ముండ్లమూరు మండలం, శంకరాపురం గ్రామంలో శనివారం సాయంత్రం అంగన్వాడీ కేంద్రాన్ని దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు, తల్లులకు, బాలింతలకు అందించే ఆహారం, చుట్టూ పరిసర పరిశుభ్రతపై ఆమె ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రంలోని పరిస్థితులను పర్యవేక్షించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి స్వచ్ఛత శుభ్రతపై అవగాహన కలిగించారు. పిల్లలకి అందిస్తున్న భోజనాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు. మరుగుదొడ్లు, వాటర్ సింకులు, చుట్టూ పరిసరాలు, కాలువలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. మన కూటమి ప్రభుత్వంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రగా తీర్చిదిద్ది ఆరోగ్యమైన సమాజం నిర్మించేందుకు పౌష్టికాహారం అందించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నట్లు అందులో భాగంగా ఈరోజు శంకరాపురంలో అంగన్వాడిని తాను పరిశీలించానని ఇంకా మెరుగుగా సేవలందించాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు.

# అన్న క్యాంటీన్ కి స్టూల్స్ అందించిన జనసేన కార్యకర్త శంకర్



**గిద్దలూరు,జూన్20.అక్షర టైమ్స్:** మార్కాపురం జిల్లా, గిద్దలూరు పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఉన్న అన్న కాంటీన్ కు రాచర్ల మండల జనసేన కార్యకర్త ఉలాపు శంకరు స్టూల్స్ ని బహూకరించారు. అన్న క్యాంటీన్ కి వచ్చి ప్రతిరోజు చాలామంది ప్రజలు వచ్చి భోజనం చేస్తారు అయితే భోజనం చేసే సమయంలో కూర్చోవడానికి ఏం లేక నిలబడి తింటున్నారు. ఈ సమస్యను గుర్తించిన రాచర్ల మండల జనసేన కార్యకర్త లు అయిన శంకర్ మరియు, విజయ్, టిడిపి కార్యకర్తలు వలి స్వయంగా వెళ్లి అన్న క్యాంటీన్ కి వెళ్లి స్టూల్స్ ఇవ్వడం జరిగింది. సమస్యను గుర్తించి స్టూల్స్ ని బహూకరించిన దాతలకు క్యాంటీన్ నిర్వహకులు మరియు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# సుంకరి వారి నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



**గిద్దలూరు,జూన్ 20.అక్షర టైమ్స్:** గిద్దలూరు పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద వున్న యల్లావారి వీధి నందు సుంకరి వారి నూతన గృహ ప్రవేశం వేడుకలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని గుడిమెట్ట గ్రామానికి చెందిన సుంకరి అల్లూరయ్య సుబ్బలక్ష్మి లకి చెందిన నూతన గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు





**రాయదుర్గం,జూన్21.అక్షర టైమ్స్:** గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సాహించేందుకు కాలవ క్రికెట్ లీగ్ (కేసీఎల్) పోటీలు దోహదపడతాయని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. కాలవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రాయదుర్గం ప్రిన్స్ 11, కనేకల్లు ఆర్డిటి జట్ల మధ్య ఆదివారం నిర్వహించిన ఫైనల్ క్రికెట్ పోటీల్లో కనేకల్లు ఆర్డిటి జట్టు గెలుపొందింది. విజేత జట్టుకు ఎన్టీఆర్ ట్రోఫీతో పాటు రూ.లక్ష నగదు, రన్నర్ కు రూ.50వేల నగదు బహుమతి అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ఇరు జట్ల క్రీడాకారులను అభినందిస్తూ వారికి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, పోటీల్లో గెలుపు ఓటములను సమానంగా భావించాలన్నారు. గెలిచినవారు, ఓడినవారు ఇద్దరు మనవాళ్లే కాబట్టి ఈ పోటీల్లో రాయదుర్గం విజయం సాధించిందన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల పరస్పర సహకారం, స్నేహభావం, నాయకత్వ లక్షణాల పెంపునకుదోహదపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా వాతావరణాన్ని కల్పించడం ద్వారా భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకునే క్రీడాకారులు తయారవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని కేసీఎల్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. పోటీలను ఘనంగా నిర్వహించిన కాలవ ఫౌండేషన్ చైర్మన్ భరత్‌ను అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహించి యువతకు వేదిక కల్పించాలని ఎమ్మెల్యే కాలవ ఆకాంక్షించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా కాలవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2018లో ఎన్టీఆర్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించామని ఫౌండేషన్ చైర్మన్ కాలవ భరత్ వివరించారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, ప్రతిభను వెలికితీయడం, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కేసీఎల్ సీజన్-1 లో 129 క్రికెట్ జట్లు, సీజన్-2 లో 203 జట్లు, సీజన్-3 లో 217 జట్లు పాల్గొన్నాయన్నారు. కాలవ ఫౌండేషన్ కేవలం క్రీడలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, ఇండో అమెరికన్ బసవతారకం ఆసుపత్రి సహకారంతో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహింపచేశామన్నారు. ఈ ఏడాది పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశామన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించేందుకు అందరి సహకారం, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానన్నారు. టిడిపి మండల అధ్యక్షులు, యువత, కాలవ టీం సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. కేసీఎల్-3 ఎన్టీఆర్ ట్రోఫీ క్రికెట్ పోటీలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ భరత్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, పూజారి శివ, మండల పార్టీ అధ్యక్షుడు కాదలురు మోహన్ రెడ్డి, కురుబ హనుమంతు, వన్నా రెడ్డి, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాజ్, సుదర్శన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు బహుమతులు






**బుక్కరాయసముద్రం,జూన్21.అక్షర టైమ్స్:** ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కార్యక్రమంకు విచ్చేసి బహుమతులు ప్రధానం చేసిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి మాజీటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి టీడీపీ నాయకులు పర్వాతనేని శ్రీధర్ బాబు బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్ స్కూల్ లో నిర్వహించిన ఎన్టీఆర్ మెమోరియల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ విజేత గుంతకల్లు టీమ్ కి 150000/- రూపాయలు అందజేసిన మాజీటీడీపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి 75000/- రూపాయలు మరియు మీనాక్షమ్మ ట్రస్ట్ చైర్మన్ కోప్పల రవికాంత్ రమణ 75000రూపాయలు,మరియు ఫైనల్ మ్యాచ్ లో ఓడినా రన్నర్స్ అనంతపురం జట్టుకు 75000/- రూపాయలు అందజేసిన టీడీపీ నాయకులు పర్వాతనేని శ్రీధర్ బాబు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి , మండల కన్వీనర్ లక్ష్మి నారాయణ , టీడీపీ నాయకులు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతిఒక్కరి ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం చంద్రబాబు లక్ష్యం : ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం,జూన్21.అక్షర టైమ్స్:** రాష్ట్రాన్ని సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాయదుర్గంలోని మున్సిపల్ ఆఫీసు ఎదుట ఆదివారం నిర్వహించిన యోగాసనాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సంకల్పానికి ప్రజలు అన్ని విధాలుగా మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రతి వ్యక్తి తన రోజువారీ జీవితంలో యోగాను ఒక అంతర్భాగంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యవంతులైన వ్యక్తులు, కుటుంబాలు, సమాజ నిర్మాణానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సంపూర్ణమైన, సమతుల్యమైన జీవన విధానం మంచి దీర్ఘాయుష్షునకు దోహదపడుతుందన్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రజలు ఏడాది పొడవునా యోగాను నిరంతరంగా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించడం సంతోషకరమైన పరిణామమన్నారు. రాష్ట్రంలో ప్రతిఒక్కరి ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం కోసం చంద్రబాబు తపన పడుతున్నారన్నారు. ఆధునిక జీవనశైలిలో



వచ్చిన మార్పుల కారణంగా పెరుగుతున్న అనారోగ్య సమస్యలను అధిగమించేందుకు యోగా సమర్థవంతమైన మార్గంగా నిలుస్తోందని తెలిపారు. "సంపద అంటే..! కేవలం ఆస్తులు, అంతస్తులు కాదని, ఆరోగ్యమే తొలి సంపదని" పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, సంతృప్తినే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలోని ప్రతి సచివాలయ పరిధిలో యోగా ఆసనాల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు



మరింత విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లి యోగా పట్ల అవగాహన పెంచాలని ఆకాంక్షించారు.ప్రతిఒక్కరి ఆరోగ్యం, ఐశ్వర్యం తమ దైనందిన జీవన విధానంలో యోగాను అలవాటు చేసుకుని ఆరోగ్యకరమైన జీవితం వైపు అడుగులు వేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ కౌన్సిలర్లు బండి భారతి, కురుబ ప్రశాంతి,బిజేపి వసుంధర దేవి,తదితరులు పాల్గొన్నారు.

# యోగా దినోత్సవ వేడుకలు




**పెద్దవడుగూరు,జూన్21.అక్షర టైమ్స్:** సంపూర్ణ ఆరోగ్యానికి యోగ అవసరమని డాక్టర్ పుష్పలత అన్నారు ఆదివారం అంతర్జాతీయ యోగ దిన సందర్భంగా ఆసుపత్రి ఆవరణంలో నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక మనిషి ఆరోగ్యంగా జీవించడానికి యోగ చేయడం ప్రతీ వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే యోగా ను అభ్యసించినేర్చుకోవాలన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగ చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చుని ప్రజలంతా నిత్యజీవితంలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగ సాధనతో ఎన్నో రకాల మొండి వ్యాధులు కూడా నయమవుతాయని అన్నారు. యోగాతో, శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని వివరించారు. ప్రతిరోజు కొద్ది సమయం యోగాకి కేటాయించడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు దరిచేరవని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు

# అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలి

**- అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో బండారు కుళ్లాయప్ప**

**అనంతపురం,జూన్21.అక్షర టైమ్స్:** గార్లదిన్నె మండలం కణంపల్లి గ్రామం నందు గ్రామ ప్రజల సమన్వయతో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా, బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం పండుగ లాగా జరుపుకోవడం జరిగింది. అందులో ప్రజా సంఘాల నాయకులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు బండారు కుళ్లాయప్ప పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాల వేయడం జరిగింది. కార్యక్రమంలో డివిఎంసి సభ్యులు కుళ్లాయప్ప మాట్లడుతూ అంబేద్కర్ బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి అయినా ఈ దేశంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన యోధుడు, ప్రపంచ దేశాలు తిరిగి భారతదేశానికి పటిష్టమైన భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగింది, ప్రతి వ్యక్తికి



ప్రశ్నించే హక్కు ,స్వేచ్ఛ, సమానత్వం , కల్పించన మేధావి.ఆయన జీవిత చరిత్ర తెలుసుకొని, ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు,ముందుకు తీసుకెళ్లే విధంగా, ప్రతి ఒక్కరూ ఎదగాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ గ్రామంలో అలాంటి మహనీయుని విగ్రహం ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని, విగ్రహ గ్రామ కమిటీ సభ్యులు అందరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ రవిరాజు ,డప్పు కళాకారుల సంఘం నాగరాజు, బుడెడు రామంజినేయులు, జయరాజు ఎంఆర్పిఎస్ సాకే నరసింహులు, ఆంజనేయులు, ప్రభాకర్, గోపాల్, శ్రీనివాసులు,రమేష్ ,దేవా, నారాయణస్వామి, వివిధ ప్రజా సంఘాల నాయకులు ,గ్రామ ప్రజలు ,మహిళలు ,పాల్గొనడం జరిగింది.

# జగన్ సీఎం కావాలని గంగమ్మకు మొక్కుబడిగా తలనీలాలు

**- రెండేళ్లుగా తలవెంట్రుకలు పెంచుతున్న వైసిపి వీరాభిమాని**



**పామిడి/గార్లదిన్నె,జూన్21.అక్షర టైమ్స్:** శింగనమల నియోజకవర్గంలో గార్లదిన్నె మండలంలోని కల్లూరు ఆర్ఎస్ గ్రామానికి చెందిన తాటికొండ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి మళ్లీ అధికారంలోకి రావాలని ప్రత్యేక మొక్కుబడిగా బోయకొండ గంగమ్మ దేవతకు తలనీలాలు ఇస్తానని మొక్కుకున్నారు.2024 ఎన్నికల ఫలితాల అనంతరం జగన్‌మోహన్‌రెడ్డి 2029 ఎన్నికల్లో ఘన విజయం సాధించి మరోసారి ముఖ్యమంత్రి కావాలని బోయకొండ గంగమ్మ అమ్మవారిని ప్రార్థించారు. ఆ మొక్కుబడిలో భాగంగా 2024 నుంచి తలనీలాలు తీయకుండా వెంట్రుకలు పెంచుకుంటున్నట్లు ఆయన తెలిపారు. 2029 ఎన్నికల్లో జగన్ విజయం సాధించి ముఖ్యమంత్రి అయిన వెంటనే బోయకొండ గంగమ్మ ఆలయానికి వెళ్లి తలనీలాలు సమర్పిస్తానని పేర్కొన్నారు. పార్టీపట్ల, వైయస్ రాజశేఖరరెడ్డి కుటుంబంపైన తనకున్న అభిమానంతో ఈ సంకల్పం తలంచినట్లుఆయన తెలిపారు.


# చేనేత సమస్యలపై సోమవారం సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గర జరిగే ధర్నా జయప్రదం చేయండి

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు.వెంకటనారాయణ**

**ధర్మవరం,జూన్21.అక్షర టైమ్స్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో చేనేతల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జూన్ 22న సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించ తలపెట్టిన చేనేతల ధర్నా విజయవంతం చేయాలని ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు వెంకటనారాయణ, జెవి రమణలు పిలుపునిచ్చారు. ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా చేనేతలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి వినతి పత్రాల రూపంలోనూ ఆందోళన కార్యక్రమాల ద్వారా విన్నవించుకున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందన్నారు వారు మండిపడ్డారు.. ఉచిత విద్యుత్తు అమల్లో అనేక ఆంక్షలు, పరిమితులు విధిస్తుందని చేనేత ఉపవృత్తుల వారికి ఉచిత విద్యుత్తును అమలు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నేతన్న మనుగడకు తోడ్పడే న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రతి ఒక చేనేత కార్మికునికి నేతన్న భరోసా పథకం ద్వారా రూ. 25 వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఆకలి చావులకు, ఆత్మహత్యలకు గురవుతున్న నేతన్నల సంరక్షణకీ, పూర్తి పరిరక్షణకు అత్యవసరమైన నేతన్నల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జూన్ 22న రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ధర్నాలో వస్త్ర వ్యాపారులు, అన్ని చేనేత కార్మిక సంఘాలు, నేతన్న లు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నా ను విజయవంతం చేయాలని వారు కోరారు.



# నాటు సారాయి, అక్రమ అమ్మకాలపై దాడి : ఎక్సైజ్ సీఐ చంద్రమణి



**ధర్మవరం,జూన్21.అక్షర టైమ్స్:** అనంతపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ప్రసాద్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పట్టణంలో నాటు సారాయి తయారీ దారులు, అక్రమ అమ్మకాల దారులపై దాడులు నిర్వహించామని ఎక్సైజ్ సీఐచంద్రమణి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్రమ మద్యం అమ్మకాలు దారులపై జరిపిన దాడులలో ఎల్సికే పురంకు చెందిన శంషాద్ అనే మహిళ ను అరెస్ట్ చేసి, ఆమె నుంచి 08 మద్యం బాటిల్స్ ను స్వాదీనం చేసుకోవడమైనది అని తెలిపారు. అదేవిధంగా ఎర్రగుంట సర్కిల్ లో రామగిరి మండలం లోని సుద్దకుంటపల్లి తండా కు చెందిన కారంతుర్ గంగ నాయక్ నుంచి 08 మద్యం బాటిల్స్ ను స్వాదీనం చేసుకోవడమైనది అని తెలిపారు. వీరి ఇరువురిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించడం జరిగిందని తెలిపారు.

# విజిబుల్ పోలీసింగ్ కట్టుదిట్టం -- ప్రజల భద్రతే లక్ష్యం : ధర్మవరం డివిజన్ పోలీసులు

**ధర్మవరం,జూన్21.అక్షర టైమ్స్:** విజిబుల్ పోలీసింగ్ కట్టుదిట్టమును ప్రజల భద్రతే మా లక్ష్యం అని ధర్మవరం డివిజన్ పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లాలోని ధర్మవరం డివిజన్ పరిధిలోని పలు చోట్ల శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు శ్రీ సత్యసాయి జిల్లాలో కూడా పోలీసులు విస్తృత తనిఖీలు ,గస్తీలు నిర్వహించారు. దేవాలయాలు, బ్యాంకులు, ఏటీఎంల వద్ద ప్రత్యేక నిఘా ఉంచడం,నైట్ విజన్ డ్రోన్ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తామని తెలిపారు. గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అన్నారు. డివిజన్ లోప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ , నేరాల నియంత్రణ లక్ష్యంగా "విజిబుల్ పోలీసింగ్" కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేస్తామన్నారు. వాహనాల తనిఖీ కూడా చేయడం




జరిగిందన్నారు.గ్రామాలు, పట్టణాల్లో ప్రజలతో మమేకమై బాలబాలికల భద్రత, సైబర్ నేరాల నివారణ, మహిళల రక్షణ, నేరాల నియంత్రణ తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.అదే విధంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వారి వివరాలను సేకరించామన్నారు. అవసరమైన చోట్ల అనుమానితుల వేలిముద్రలను నమోదు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి,మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాలు, ప్రముఖ దేవాలయాలు, బ్యాంకులు, ఏటీఎంలు, చెక్‌పోస్టులు మరియు ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. నైట్ విజన్ సదుపాయం కలిగిన డ్రోన్ కెమెరాల ద్వారా రాత్రివేళల్లో పలు ప్రాంతాలను పర్యవేక్షిస్తూ అనుమానాస్పద కదలికలపై నిశితంగా నిఘా కొనసాగిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-112 లేదా డయల్-100కు సమాచారం అందించి పోలీసుల సహాయాన్ని పొందాలని తెలిపారు.

# యోగ అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద

**- మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య**



ధర్మవరం,జూన్21.అక్షర టైమ్స్: యోగ అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. యోగా మాస్టర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో యోగ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడింది. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ యోగ అనేది వయసుతో నిమిత్తం లేకుండా ఎవరైనా కూడా యోగ అభ్యసన చేస్తే చక్కటి ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. యోగాతో ఆరోగ్యము, ఆనందము కూడా తప్పక లభిస్తుందని తెలిపారు. యోగ కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు అని మనసు, శరీరము, ఆత్మ మధ్య సమతుల్యతను పెంపొందించే జీవన విధానము అని వారు తెలిపారు. నేటి ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, అనారోగ్య సమస్యలను అధిగమించడంలో యోగ కీలకపాత్ర పోషిస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయభాస్కర్, సచివాలయ ఉద్యోగుల అధికారి అశ్వత నారాయణ, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్వర్ రెడ్డి, యోగా మాస్టర్లు నరసింహులు, లక్ష్మయ్య, చంద్రశేఖర్, భువనేశ్వరి, రామన్న, తిరుమలేష్, రవి, జ్యోతి తో పాటు దాదాపు 500 మంది యోగ కార్యక్రమాల్లో పాల్గొని, చక్కటి ప్రదర్శన నిర్వహించారు.

# భాష్యం విద్యాసంస్థల్లో అంతర్జాతీయ యోగా వేడుకలు




**అనంతపురం,జూన్21.అక్షర టైమ్స్:** అనంతపురం నగరంలో హౌసింగ్ బోర్డ్ నందు గల భాష్యం పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం, ఫాదర్స్ డేని విద్యార్థులు ఉపాధ్యాయులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బాలకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులకు యోగా ఆసనాలు ప్రాణాయామాలు నిర్వహించి యోగా వల్ల కలిగే శారీరక మానసిక ఆరోగ్య ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. యోగా ద్వారా ఏకాగ్రత పెరగడంతో పాటు ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైల్ని అలవర్చుకోవచ్చునని తెలిపారు. సమయం యోగాకు కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. భాష్యం పాఠశాలలో ధ్యానం, యోగాకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రుల పట్ల గౌరవం, కృతజ్ఞత భావం ప్రతి విద్యార్థిలో ఉండాలని, వారి ఆశయాలను నెరవేర్చేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పాటల పోటీలను నిర్వహించి అందులో విజేతలైన తండ్రులకు మెడల్స్ ను ట్రోఫీలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్, అనంతపురం జిల్లా జెడ్ ఈవో రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ, హెచ్ఎం, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరూ యోగా చేయండి

- ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు
- అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా చేసిన సునీత
- మీ ఆరోగ్యం కోసం రోజులో ఒక గంట యోగా చేయాలని పిలుపు




**అనంతపురం,జూన్21.అక్షర టైమ్స్:** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ యోగా చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. 12వ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా అనంతపురంలోని తన నివాసంలో ఆమె యోగాసనాల సాధన చేశారు. సూర్యోదయాన ఆసనాలు వేస్తూ.. ప్రశాంత వాతావరణంలో గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మనిషి ప్రతి రోజు హుషారుగా, ఆరోగ్యంగా ఉండాలంటే.. యోగాను తప్పనిసరి అలవాటుగా చేసుకోవాలన్నారు. రోజుకో గంట యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటివి చేస్తే.. ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరమే ఉండదన్నారు. అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన దేశానికి వారసత్వ సంపదగా వచ్చిన యోగాను ప్రోత్సహిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా చూస్తున్నారన్నారు. ఆధ్యాత్మికత, యోగా సాధనతో హెల్తీ, వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని.. ఇందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలను ఎమ్మెల్యే సునీత కలిశారు. ప్రతి ఒక్కరితో మాట్లాడి సమస్యలకు పరిష్కారం చూపారు.

## తాగు నీటి కోసం రోడ్డెక్కిన మహిళల ఆర్తనాదం




**రాయదుర్గం,జూన్21.అక్షర టైమ్స్:** రాయదుర్గం పట్టణంలో 27, 28వ వార్డుల ప్రజలు నెల రోజు లు గా తాగునీటి కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని తీవ్రమైన ఆరోపణలు చేశారు. తాగునీటి కోసం బళ్ళారి రోడ్డు నందు దాదాపు గంట కు పైగా మహిళలు రోడ్డెక్కి మున్సిపల్ అధికారులపై తీరుపై తీవ్రమైన నిరసనలు ఆరోపణలు చేశారు. పట్టణంలో తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మున్సిపల్ అధికారుల తో సమీక్ష నిర్వహించి వారిపై అసహనం వ్యక్తం చేయగా అధికారుల వారి తీరు మారలేదని ప్రజలు మండిపడ్డారు.

## జర్నలిస్టుల సంఘం ఎన్నిక గౌరవ అధ్యక్షులుగా సాక్షి మునెప్ప,అధ్యక్షులుగా ప్రజాశక్తి ఆది,ప్రధాన కార్యదర్శిగా రాము యాదవ్ ఏన్నిక





**శింగనమల,జూన్21.అక్షర టైమ్స్:** శింగనమల మండలంలో పనిచేస్తున్న జర్నలిస్టుల సంఘం మండల కమిటి ఏకగ్రీవంగా ఏంపిక చేయడం జరిగింది.మండల కేంద్రంలోని శ్రీ మసూద్ స్వామి దర్గా కమ్యూనిటీ సమావేశ మందిరంలో నిర్వహించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ శింగనమల మండల నూతన కమిటీని జర్నలిస్టులంతా కలిసి ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులుషఫీ ఉల్లా,జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఆర్కే సూర్య,కొత్తపల్లి అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారి ఆధ్వర్యంలో మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఏపీడబ్ల్యూజేఎఫ్ గౌరవ అధ్యక్షులుగా సీనియర్ రిపోర్టర్ ఆర్ .మునెప్ప సాక్షి,మండల అధ్యక్షులుగా పేట ఆదినారాయణ ప్రజాశక్తి,ప్రధాన కార్యదర్శిగా రామాంజనేయులు రాము యాదవ్ నేటి దినపత్రిక సూర్య, ఉపాధ్యక్షులుగా వి.శంకర్ విశాలాంధ్ర, రాచేపల్లి సాంబ యంటుయం న్యూస్,నిదనవాడ సూర్య నారాయణ రెడ్డి ఫోకస్ అనంత,కోశాధికారిగా సీ.ముత్యాలు అనంత ప్రభ,సహాయ కార్యదర్శులుగా యం.పెద్దన్న వైయస్సార్ టీవీ,నాగ శేషు జన సూర్యశ్రీ,ఓబులేష్ మనం పత్రిక,కమిటి సభ్యులుగా బాలరాజు 6టీవీ,నాగేష్ ఆంధ్రజ్యోతి,చంద్రమోహన్ టీవీ5, జయకృష్ణ 10 టీవీ,నరేష్ 99 టీవీ,ఆంజనేయులు సీమ స్వర్ణం,హరి నిఘా టీవీ, శివమూర్తి,నాగేశ్వరరావు ఆంధ్రప్రభ వీరందరిని ఏకగ్రీవంగా ఏంపిక చేయడం జరాగింది.ఈ సందర్బంగా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే ఏకైక మార్గమని తెలియజేశారు.

# రెండేళ్లలో రాయదుర్గానికి రూ.1043 కోట్ల నిధులు తెచ్చాం : ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం,జూన్21.అక్షర టైమ్స్:** రాష్ట్రాన్ని ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నా..ఈ రెండేళ్ల కాలంలో రాయదుర్గం అభివృద్ధికి అత్యధికంగా రూ.1043 కోట్ల నిధులు తేవటం జరిగిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రులు, ఉన్నతాధికారుల వద్దకు తాను పదేపదే వెళ్లి ఈ ప్రాంత ప్రజల కష్టాలు, సమస్యలను విన్నవించడంతోనే ఇంత భారీ ఎత్తున నిధులు మంజూరయ్యాయని తెలియజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాయదుర్గంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి వేగం పుంజుకుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగనంత అభివృద్ధి, సంక్షేమం మన రాష్ట్రంలో పెద్ద ఎత్తున అమలవుతోందన్నారు. సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు రాయదుర్గం నియోజకవర్గంలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించడంతో పాటు కొత్త ప్రాజెక్టులకు కూడా నిధులు తీసుకువచ్చామని ఎమ్మెల్యే వెల్లడించారు. గత టిడిపి ప్రభుత్వంలో రూ.968 కోట్ల వ్యయంతో ప్రారంభించి 30 శాతం వరకు పూర్తయిన జీడిపల్లి బి బైరవాణితిప్ప ప్రాజెక్టు పనులను వైకాపా ప్రభుత్వం ఐదేళ్లు నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి పాలనలో వీటిని పునః ప్రారంభించి పనుల్లో వేగం పెంచామన్నారు. 2028 జూన్ నాటికి పనులను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారన్నారు. ఈ రెండేళ్లలో సాగునీరు, తాగునీటి పథకాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.390 కోట్ల వ్యయంతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించే పథకాన్ని మూడు నెలల్లో ప్రారంభించబోతున్నట్లు వివరించారు. అలాగే అమృత్ బి2 పథకం కింద రాయదుర్గం పట్టణంలో రూ.78 కోట్ల వ్యయంతో ప్రతి ఇంటికి రక్షిత తాగునీటిని ఇవ్వడంతో పాటు అదనంగా 6200 కుళాయి కనెక్షన్లు ఇచ్చే పనులను జూన్ 24న ప్రారంభించబోతున్నామన్నారు. నియోజకవర్గంలో రాబోయే 20 సంవత్సరాల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ రెండింటిని రూపొందించామన్నారు. సాగునీటి అవసరాల కోసం రూపొందించిన మాల్యం బ్రాంచ్ కెనాల్ పనులకు రూ.112 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. అలాగే ఆవులదట్ల బ్రాంచ్ కెనాల్ పనులకు కూడా త్వరలో నిధులు మంజూరు చేయించుకుంటామన్నారు. తద్వారా నియోజకవర్గం లో అదనంగా 27వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. జీడిపల్లి-బిటిపి పథకం ద్వారా మరో 10 నుండి 12 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. పట్టణ ప్రజల రవాణా సౌకర్యార్థం రాయదుర్గం బిఅనంతపురం ప్రధాన జాతీయ రహదారిపై రూ.46 కోట్ల వ్యయంతో అర్ధాంతరంగా ఆగిన రైల్వే వంతెనను పూర్తి చేయించబోతున్నామన్నారు. చేయించామన్నారు. అలాగే కనేకల్ నుండి మాల్యం, కలేకుర్తి ప్రాంతాలకు రూ.64 కోట్ల వ్యయంతో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల ద్వారా నిధులు మంజూరు చేయించామన్నారు. రోడ్లు భవనాల శాఖ ద్వారా రూ.150కోట్లు వివిధ రహదారుల అభివృద్ధి, మరమ్మతు పనులకు మంజూరు చేయించగా, అందులో గుండ్లపల్లి-బళ్లారి, రాయదుర్గం-బళ్లారి రహదారి పనులకు రూ.12 కోట్లు కేటాయించామన్నారు. గ్రామీణ విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి రూ.84 కోట్లతో అవసరమైన పనులు చేయిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణకు రూ.8 కోట్లతో విలేజ్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం వసతి గృహాల మరమ్మతు పనులకు రూ.17 కోట్లు, సర్వ శిక్ష అభియాన్ ద్వారా ప్రభుత్వ బడుల్లో అదనపు గదుల నిర్మాణం, మరమ్మతు పనులకు మరో రూ.13 కోట్లు మంజూరయ్యాయని ఆయన వివరించారు. ముఖ్యంగా గోనబావి బాలికల ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణం పనులను ఐదేళ్ల వైకాపా ప్రభుత్వం అర్ధాంతరంగా ఆపివేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో భవన నిర్మాణాలకు రూ.12 కోట్లు మంజూరు చేయించామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ తో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల లబ్ధిదారులకు వివిధ రూపాలలో రూ.30 కోట్లు మంజూరు చేశామన్నారు. వైకాపా ప్రభుత్వం ఆపివేసిన డ్రిప్ సబ్సిడీని తిరిగి ప్రారంభించి రూ.40 కోట్ల విలువైన డ్రిప్ పరికరాలను రైతులకు పంపిణీ చేసినట్లు వివరించారు. ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు సోలార్ విద్యుత్తు పరికరాల ఏర్పాటు కోసం రూ.27 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. రైతులకు విత్తు నుండి విక్రయం వరకు అన్ని దశలోనూ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. బహిరంగ మార్కెట్లో పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించని సందర్భంలో ప్రభుత్వమే కనీస మద్దతు ధరపై ధాన్యం, జొన్న, కంది మొదలగు పంట ఉత్పత్తులను కొనుగోలుచేసి రూ. 60కోట్లు రైతు ఖాతాల్లో జమా చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే సంక్షేమానికి సమ ప్రాధాన్యత నిస్తోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సామాజిక పింఛన్ రూ.మూడు వేల నుండి రూ.4వేలకు పెంచడం జరిగిందన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలు, బాలికలకు ఆర్టీసీ బస్సుల్లో రూ.16.65 కోట్ల విలువైన ఉచిత రవాణా సౌకర్యం కల్పించామన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్ల చొప్పున మంజూరు చేశామన్నారు. తల్లికి వందనం ద్వారా చదువుకుంటున్న పిల్లలకు రూ.18 కోట్లు ఆర్థిక చేయూత ఇవ్వడం జరిగిందన్నారు.

# పొడరాళ్ల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

- శింగనమల సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్




**బుక్కరాయసముద్రం,జూన్21.అక్షర టైమ్స్:** బుక్కరాయసముద్రం మండలం పొడరాళ్ళ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, మహామేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో గర్వకారణం. డాక్టర్ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదు... ఒక శక్తి. ఒక ఉద్యమం. ఒక సిద్ధాంతం. సమానత్వం కోసం, సామాజిక న్యాయం కోసం, విద్య మరియు హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. "చదువుకోండి... సంఘటితమవండి... పోరాడండి" అనే ఆయన సందేశం నేటికీ కోట్లాది మందికి మార్గదర్శకం. సమాజంలో వెనుకబడిన వర్గాలు తలెత్తుకుని జీవించాలంటే విద్యే ఆయుధమని ఆయన చూపించారు అని అన్నారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్. కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఉండాలని ఆయన కలలు కన్నారు. దురదృష్టవశాత్తు నేటికీ సమాజంలో అసమానతలు, వివక్ష, అన్యాయాలు పూర్తిగా తొలగిపోలేదు. అందుకే అంబేద్కర్ ఆలోచనలు మరింత అవసరమయ్యాయి. ఆయన విగ్రహాలను ఏర్పాటు చేయడం మాత్రమే కాదు, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం మనందరి బాధ్యత.. పేదలు, దళితులు, బీసీలు, మైనార్టీలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలన్నదే వారి లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వై నారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, గువ్వల శ్రీకాంత్ రెడ్డి, అంకె నరేష్,సుంకిరెడ్డి,ఉట్టి కాటమయ్య, ఆంజనేయులు, గంపాలు, విష్ణు నారాయణ, వనమాల నాగరాజు, దేవ , ఎర్రిస్వామి, తిప్పన్న, నాగరాజు, భాస్కర్ రెడ్డి, ఆలమూరు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు

# పామిడిలో ఘనంగా 12వ అంతర్జాతీయ యోగ దినోత్సవం : సంధ్య

- రాష్ట్రంలో 10 రోజులపాటు యోగాంధ్ర, పామిడిలో మాత్రం మాసయోగాంధ్ర కార్యక్రమాలు దిగ్విజయం





**పామిడి,జూన్21.అక్షర టైమ్స్:** మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం 12వ అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఇందులో అధికారులు అనాధికారులు రాజకీయాలకు అతీతంగా ఉదయం 6 :30 గంటలకు మహిళలు పురుషులు ప్రతి ఒక్కరు పాల్గొని ఘనంగా విజయవంతం చేశారు.యోగా శిక్షణ నిర్వాహకురాలు సంధ్య, ఎంపీడీవో తేజోష్ణ, డిప్యూటీ ఎంపీడీవో అశ్వర్ధ నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొని, రాష్ట్రమంతటా ఈనెల 11వ తేదీ నుంచి 21 వరకు 10 రోజుల పాటు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తే పామిడి పట్టణంలో మాత్రం యోగాశిక్షణ నిర్వాహకురాలు సంధ్య (ఎంఎస్సీ) గత నెల మే 20వ తేదీ నుంచి టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇందులో భాగంగా పోలీసులకు, డాక్టర్లకు, సిబ్బందికి, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, పంచాయతీ సిబ్బంది, వర్కర్లకు,తదితరులకు వారి వారి కార్యాలయ ఆవరణంలో నెల రోజులపాటు క్రమం తప్పకుండా యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ ఘనత సంధ్యకే దక్కుతుందన్నారు. యోగాపై గల ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆరోగ్యమే మహాభాగ్యం, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉన్నదని, అనారోగ్యాలు మటుమాయం కావాలంటే యోగాతోనే సాధ్యమన్నారు. ప్రస్తుత వాతావరణం,ప్రకృతి సహజతత్వం బట్టి ప్రతి మనిషికి యోగ, మరియు ధ్యానం ఎంతో అవసరని, వీటిని అలవర్చుకొని ప్రతి రోజు గంటసేపు సాధన చేస్తే వృద్ధాప్యంలో కూడా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చన్నారు. కావున ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు సామూహికంగా సహకరించి అందరూ కలసికట్టుగా పాల్గొని విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు. తదనంతరం పాల్గొన్న వారందరితో గంటపాటు యోగ పద్ధతులు శిక్షణ కల్పించారు. అనంతరం భారీ ఎత్తున బీసీసీ రోడ్డు గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,రాజకీయ నాయకులు, ఆర్ఎస్ఎస్ బృందం,కార్యకర్తలు,అభిలాషకులు,వందలాదిమంది ముక్తకంఠముతో మాస్టర్ సంధ్యాకు కృతజ్ఞతలతో కూడిన అభినందన జల్లులు కురిపించారు.

# వెలిగొండలో ఉచిత టైలరింగ్ శిక్షణ

- సబ్సిడీతో కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఐసీఫ్



**ఉరవకొండ,జూన్21.అక్షర టైమ్స్:** మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో పయ్యావుల సోదరుల ఆధ్వర్యంలో, ఇన్ఫ్లూయెన్స్ చారిటబుల్ ఫౌండేషన్ (×జఖీ) సహకారంతో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించి, సబ్సిడీపై 50 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. గ్రామ టీడీపీ నాయకులు చేతుల మీదుగా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఐసీఫ్ సంస్థ చైర్మన్ ఎస్. విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని సుమారు 30 కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా, ఉపాధి కల్పన కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టడం సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఫ్ సంస్థ డైరెక్టర్ వన్నూరు స్వామి, మండల కోఆర్డినేటర్లు పి. మర్రిస్వామి, చంద్రశేఖర్ టిడిపి నాయకులు వై. లక్ష్మన్న, వై. రామకృష్ణ, డి. దేవేంద్ర, వై. గురు, వై. శేఖర్, జి. నాగరాజు, వై. సిద్ధప్ప, వై. ధన, మేటి రవికుమార్, వై. పెద్దన్న, ఎం. కిష్టప్ప, ఎం. చెన్నప్ప, ఏ. శరత్, ఎం. చెన్నకేశవులు, వై. దివాకర్, వై. రుద్రప్ప, వై. బాలు, చిన్న ఇన్నప్ప, బసప్ప తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఐసీఫ్ సంస్థకు మరియు పయ్యావుల సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.